నిబంధనలతో గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలి : సీపీ

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

సుబేదారి, ఆగస్టు 31 : పోలీసు నింబధనలు పాటిస్తూ గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండలోని కమిషనరేట్‌లో సమావేశం నిర్వహించారు. గణేశ్ మండపాల నిర్వాహకులు మండపం, నిమజ్జన ప్రదేశం వివరాలతో పోలీసు శాఖ ప్రొటోకాల్ వెబ్‌సైట్ https//policeporal.tspolice.gov.inలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మండపాలకు షార్ట్ సర్క్యూట్ జరుగకుండా నాణ్యమైన తీగలు వినియోగించాలని, నిర్వాహకుల ఫోన్ నంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకోవాలని, వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు ఏర్పాటు చేసుకోవాలి, ఎట్టి పరిస్థితుల్లో డీజేలను పెట్టొద్దని ఆదేశించారు. మండపాల వద్ద పాయింట్ పుస్తకంలో పోలీసు అధికారి సందర్శించినప్పుడు తప్పకుండా సంతకం చేస్తారని, అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు కాల్ చేయాలని సూచించారు. సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీ రవి, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, తిరుమల్, నందిరాంనాయక్ పాల్గొన్నారు.

'విద్యార్థులు ప్రశ్నించేతత్వం పెంచుకోవాలి'

మాట్లాడుతున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 31: విద్యార్థులు హేతుబద్ధంగా, తార్కికంగా ఆలోచించాలని, ప్రశ్నించేతత్వం పెంచుకోవాలని కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి అన్నారు. శనివారం కేయూ సెనేట్ హాల్‌లో మహిళా ఇంజినీరింగ్ కాలేజీ బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. అకాడమిక్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి కాలేజీలోని వివిధ అకాడమిక్ అంశాలు, మౌలిక వసతులపై వివరించారు.

కేయూ ఇంజినీరింగ్ కాలేజీలకు ప్రిన్సిపాళ్ల నియామకం

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 31 : కేయూ ఇంజినీరింగ్ కళాశాల (కోఎడ్యుకేషన్) నూతన ప్రిన్సిపాల్‌గా రమణను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రమణ ప్రస్తుతం కొత్తగూడెం ఇంజినీరింగ్ కాలేజీలో సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతిగా ఉన్నారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ మహేందర్ నుంచి బాధ్యతల స్వీకరిస్తారు. రమణ ఈ పదవిలో ఏడాది పాటు కొనసాగుతారు. అలాగే, కేయూ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా భిక్షాలును రిజిస్ట్రార్ నియమించారు. భిక్షాలు ప్రస్తుతం కొత్తగూడెం ఇంజినీరింగ్ కాలేజీలో ఈసీఈ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతిగా ఉన్నారు.

'సుమతిరెడ్డి'లో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

నాటకం ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

హసన్‌పర్తి, ఆగస్టు 31 : అనంతసాగర్ శివారులోని సుమతిరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో డ్రగ్స్‌పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి హాజరై మాట్లాడారు. యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. అనంతనం కళాశాలలో విద్యార్థులు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను నాటకం రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో రవికిరణ్, ప్రోగ్రాం ఆఫీసర్ మహేందర్, శశికుమార్, ఏవో వేణుగోపాలస్వామి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED

★ Wanted MEP / Maintanance Manager, HR Managar Immediately Contact,Cell: 7337313271, 9949499959, 7337222112.
NTW-000

★ Wanted Front Office Staff, Accountants, Financial Counsellors, Nursing Staff, Pharmacist and OT Staff Cont: 7337313271, 9949499959, 7337222112.
NTW-000

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed!

★మేనేజ్‌మెంట్ సీట్...! వాయిదాల్లో తక్కువ ఫీజు. సంప్రదించండి: JN B.Ed కాలేజీ, వేములవాడ. సెల్: 92469 32088.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE

★వరంగల్ నాయుడు పెట్రోల్‌పంప్, వరంగల్ నుండి ఖమ్మం హైవే రోడ్‌కు దగ్గరలో 248 చ.గ.లు Size: 64x35, 33 ఫీట్ల రోడ్ గల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9676147575
NTW-323349

★క్లియర్ టైటిల్ (45W X 54D) వెస్ట్ ఫేస్, LRS & బోర్ సౌకర్యం కలిగిన KUDA ప్లాట్ అమ్మబడును. KU బైపాస్ 100 ఫీట్ రోడ్‌కు 100 మీటర్ల దూరంలో, రెడ్డి కాలనీ, హన్మకొండ. 9348489945.
NT-332518

★వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. 7 ఎకరాల పొలం, బోరు బావితో సింగిల్ బిట్, భూపాలపల్లి జెన్‌కో దగ్గరగా. Ph: 7386700739.
NT-1262

To-Let / Rent

★ 3BHK Residence 2400 Sft. Semi Furnished as per vastu, Lift & Generator, Car Parking available for Rent @ Reddy colony near Vikas H.School, HNK. 8886996262.
KMM-12144

ADMISSIONS

★Seats available in Engineering, Medical & other Courses in Colleges of Hyderabad. Contact: 7799111873, 7799111874.
NT-333107-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- మంత్రులు తప్పుడు ప్రకటనలు ఆపాలి
- అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి సూరి

వరంగల్ : అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వరంగల్, ఆగస్టు 31 : ఎటువంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2లక్షల రుణ మాఫీ చేయాలని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యదర్శి చిర్ర సూరి డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అనేక అంక్షలు విధిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పట్టా పాస్‌బుక్, రేషన్‌కార్డు, అడంగల్ పహాణీ లేదని, 2018 కంటే ముందు తీసుకున్నారని కొర్రీలు పెడుతూ రుణమాఫీ చేయడం లేదని పేర్కొన్నారు. మరోవైపు రైతులు మంత్రులు, ప్రజాప్రతినిధులు కల్లబొల్లి ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులందరికీ మొత్తం రుణమాఫీ చేస్తామని మాయ మాటలతో మోసం చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే రుణమాఫీ చేసి, కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మైదం పాణి, నాయకులు అర్షం సుధాకర్, రవి, లింగన్న, సుధాకర్, మోతె వీరారెడ్డి పాల్గొన్నారు.

ఏవోకు వినతి..

హసన్‌పర్తి : మండలంలోని పెగడపల్లి పాథమిక వ్యవసాయ సొసైటీ పరిధిలోని ముచ్చర్ల, పెగడపల్లి, నాగారం, సీతానాగారం రైతులు ముచ్చర్లలోని మహిళా కమ్యూనిటీ హాల్‌లో మండల వ్యవసాయ అధికారి అనురాధను కలిసి రుణమాఫీ వర్తింప జేయాలని వినతిపత్రం ఇచ్చారు. సొసైటీలో ఒక్కరికి మాత్రమే మాఫీ అయిందని, ఇంకా 1,011 మందికి మాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రుణమాఫీ పక్రియ పూర్తయిందని చెప్పడం, అధికారులు స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు.

రుణమాఫీ కోసం రైతుల తిప్పలు

కమలాపూర్ : మండలంలోని రుణమాఫీ కాని రైతులు వ్యవసాయాధికారి కార్యాలయానికి పరుగులు పెడుతున్నారు. కమలాపూర్ రైతు వేదికలో ఆధార్ కార్డు, రేషన్ కార్డులో తప్పులతో రుణమాఫీ కాని రైతుల నుంను దరఖాస్తులను స్వీకరించారు. రుణమాఫీ కాని రైతులు రేషన్ కార్డులు, ఆధార్ కార్డుల జిరాక్స్ వివరాలను మండల వ్యవసాయాధికారి లక్ష్మారెడ్డి పోర్టల్‌లో నమోదు చేశారు. రైతులకు ఎప్పుడు రుణమాఫీ అవుతుందో అధికారులు చెప్పకపోవడంతో తమకు వస్తుందో రాదోనని రైతులు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

మాఫీ కాని రైతులు సంప్రదించాలి..

దామెర : మండలంలోని పులుకూర్తి, కోగిల్వాయి, పసరగొండ గ్రామాల్లో రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు సేకరించారు. ఈ సందర్భంగా ఏవో రాకేశ్ మాట్లాడుతూ.. రేషన్‌కార్డు లేని రైతులు కొంతమందికి రుణమాఫీ కాలేదని, వారి కుటుంబసభ్యుల వివరాలను ప్రత్యేక దరఖాస్తు ద్వారా సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు తెలిపారు. రేషన్‌కార్డు లేని రైతులు రుణమాఫీ పొందని పక్షంలో వారి వివరాలను తెలపాలని ఏవో కోరారు. కార్యక్రమంలో ఏఈవో రామకృష్ణ పాల్గొన్నారు.

హసన్‌పర్తి : ఏవోకు వినతి పత్రం ఇస్తున్న రైతులు

కమలాపూర్ : రైతు వేదికలో ఏవోకు దరఖాస్తులు ఇస్తున్న రైతులు

3న కలెక్టరేట్ ఎదుట ధర్నా

నయీంనగర్ : ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో సీపీఎం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సారంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రుణ మాఫీపై స్పష్టత ఇవ్వాలన్నారు. డిమాండ్ల సాధన కోసం 3న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని, రైతులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, ప్రభాకర్‌రెడ్డి, చుక్కయ్య, గొడుగు వెంకట్, రాములు, తిరుపతి, లింగయ్య, దీప పాల్గొన్నారు.

దూషించారని ఒకరి ఆత్మహత్య

శాయంపేట, ఆగస్టు 31 : భార్య తరుపు బంధువులు దూషించారని మనస్తాపానికి గురైన వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ప్రమోద్‌కుమార్ శనివారం తెలిపారు. భూపాలపల్లి జిల్లా గణపురం మండలం వీరయ్యపల్లి గ్రామానికి చెందిన బుర్ర సతీశ్ భార్య విజయ మండలంలోని పెద్దకోడెపాకలోని అమ్మ వాళ్ల ఇంటికి రాఖీ పండుగకు వచ్చినట్లు తెలిపారు. భార్యను తీసుకెళ్లడానికి 28న పెద్దకొడపాకకు సతీశ్ వచ్చాడు. ఈ క్రమంలో భార్య విజయ, అత్త వనమాల, మామ నర్సయ్య, తోటి అల్లుడు తడక రాజు, వదిన మంజుల, బావమరిది భార్య శ్యామల గొడవపడి అసభ్యకరంగా దూషించినట్లు తెలిపారు. దీంతో సతీశ్ పురుగుల మందు తాగాడు. ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు అతడి భార్య, బంధువులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

బైక్‌ను ఢీకొట్టిన డీసీఎం

ఒకరికి తీవ్రగాయాలు

ఆత్మకూరు, ఆగస్టు 31 : పెద్దాపురం శివారులో శుక్రవారం రాత్రి ద్విచక్రవాహనాన్ని డీసీఎం వ్యాన్ ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై పరమేశ్వర్ శనివారం తెలిపారు. వరంగల్‌కు చెందిన తడుగుల రమేశ్(36), అతడి భార్య సంధ్యారాణి నీరుకుళ్ల గ్రామానికి వెళ్లారు. తిరిగి ద్విచక్రవాహనంపై వరంగల్‌కు వస్తుండగా పెద్దాపురం గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న డీసీఎం ఢీకొట్టింది. రమేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రమేశ్‌ను వరంగల్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. సంధ్యారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

వరంగల్, ఆగస్టు 31 : బాలసముద్రం సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ కోతలు ఉంటాయని ఎన్‌పీడీసీఎల్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాకాజీకాలనీ, హనుమకొండ చౌరస్తా, బస్ స్టేషన్ రోడ్, అలంకార్ జంక్షన్, గాంధీనగర్, టైలర్స్ స్ట్రీట్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధికి నిధులు కేటాయించాలి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 31 : పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కోరారు. శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు.

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

తల్లి అందరినీ చల్లంగ చూడాలి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హసన్‌పర్తి, ఆగస్టు 31 : గ్రామంలోని ప్రతి ఒక్కరిని తల్లి చల్లంగ చూడాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చెప్పారు. గ్రేటర్ 65 డివిజన్‌లోని ఎల్లాపూర్‌లో బొడ్రాయి 10వ వార్షికోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ (పీహెచ్‌సీ) భవనం పనులు పూర్తి చేయాలని కోరగా, వెంటనే పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, నాయకుడు సునీల్ పాల్గొన్నారు.

నేటి నుంచి బియాబానీ దర్గా ఉత్సవాలు

- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాం
- దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా

మాట్లాడుతున్న దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా

కాజీపేట, ఆగస్టు 31 : మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే హజరత్ సయ్యద్‌షా అప్జల్ బియాబానీ 188వ దర్గా ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమై మూడు రోజుల పాటు జరుగుతాయని దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా కోరారు. దర్గా కాజీపేటలోని ఖుస్రుపాషా నివాసంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి పీఠాధిపతులు, రెండో రోజు స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. రైళ్ల ద్వారా వచ్చే భక్తులకు కాజీపేట, వరంగల్ రైల్వేస్టేషన్ల నుంచి ప్రత్యేక బస్సులు, హైదరాబాద్, ఉప్పల్ పాయింట్ నుంచి ఆర్టీసీ బస్సుల్లో తరలి వచ్చే భక్తులకు ఫాతిమా నగర్‌లో ప్రత్యేక బస్ స్టాప్ ఏర్పాటు చేయించామన్నారు. ఆదివారం రాత్రి 11 గంటలకు సంధల్ (గంధ లేపనం), సోమవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పీఠాధిపతులు ప్రత్యేక ప్రార్థనలు, మతపెద్దలు సమాధికి చాదర్-ఎ-గుల్ (పుష్ప దుప్పటి) కప్పి ప్రార్థనలు చేస్తారు. మంగళవారం ఖుస్రుపాషా ప్రత్యేక ప్రార్థనలు, ఫకీర్ల విన్యాసాలు, ఖురాన్ పఠనం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బియాబానీ దర్గా యువ పీఠాధిపతి భక్తియార్ బియాబానీ, మన్‌సూబ్ బియాబానీ, మాజీ కార్పొరేటర్ అబూబక్కర్, మత పెద్దలు సిరాజుద్దీన్, షాన్‌వాజ్ పాల్గొన్నారు.

మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలి

మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాతున్న రాజయ్య

కాజీపేట, ఆగస్టు 31 : రాష్ట్ర ప్రభుత్వం మాదిగ జనాభా దామాషా ప్రకారం 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, జడ్పీ మాజీ చైర్మన్ మారెపల్లి సుధీర్ కుమార్, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. ఫాతిమానగర్‌లోని బాలవికాస కేంద్రంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు మైసా ఉపేందర్ అధ్యక్షతన మాదిగలకు 12శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని శనివారం అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. కార్యక్రమంలో భొట్ల భిక్షపతి, టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు జనగాం నర్సింగ్, ఉద్యోగ సంఘాల నాయకులు గోవిందు నవీన్‌కుమార్, వీరస్వామి, బండ శ్రీనివాస్, జన్ను మధు, గంగారపు అమృతరావు, అరూరి రంజిత్ పాల్గొన్నారు.

కరుణాపురంలో ఫాదర్ కొలంబో వర్ధంతి..

ధర్మసాగర్ : కరుణాపురంలో ఫాదర్ కొలంబో వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిరంజీవి, సుమన్, రవిచందర్, సామ్రాట్, కార్తీక్ పాల్గొన్నారు. కరుణాపురం పెద్ద చర్చిలో ప్రత్యేక దివ్య బలిపూజ ఫాదర్ సుధాకర్ నిర్వహించారు.

నిధులను సక్రమంగా వినియోగించుకోవాలి

కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల, ఆగస్టు 31 : అందుబాటులో ఉన్న నిధులను సక్రమంగా వినియోగించుకుంటేనే పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని, పాలకవర్గం, అధికారులు సమన్వయంతో ముందుకు పోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో అందుబాటులో ఉన్న నిధులు, అసంపూర్తి పనులు, పారిశుధ్యం, పట్టణ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. పట్టణ ప్రగతి స్టేట్ గ్రాంట్స్, 14 ఆర్థిక సంఘం నిధులు, పారిశుధ్య నిర్వహణ, నూతన వాహనాల కొనుగోలు, అండర్‌గ్రౌండ్ పైప్ లైన్, వైకుంఠ రథం ఎస్టిమేట్స్, రోడ్లు, డ్రైనేజీ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ.. పరకాల పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యచరణ సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. పాలక వర్గ సభ్యులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రారంభించిన పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత-రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమిషనర్ నర్సింహ పాల్గొన్నారు.

వర్షంతో పలు రైళ్ల దారి మళ్లింపు

కాజీపేట, ఆగస్టు 31: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షంతో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో పలు రైళ్లను రైల్వే అధికారులు శనివారం సాయంత్రం దారి మళ్లించి, ఆలస్యంగా నడిపారు. కొండపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో రైలు పట్టాల పైకి వర్షం నీరు రావడంతో గుంటూరు- సికింద్రాబాద్ మధ్య నడిచే ఇంటర్ సిటీ రైలును గుంటూరు, నల్లగొండ, పంగిడిపల్లి, భువనగిరి మీదుగా నడిపించారు. అదే విధంగా కాజీపేట మీదుగా నడిచే నర్సాపూర్-నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్‌ను మూడు గంటలు, హైదరాబాద్- విశాఖపట్నం మధ్య నడిచే గోదావరి, హైదరాబాద్- తాంబరం మధ్య నడిచే చార్మినార్, మహబూబ్‌నగర్- విశాఖపట్నం మధ్య నడిచే విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైళ్లను దాదాపు గంట ఆలస్యంగా నడిపించారు. దానాపూర్ -సికింద్రాబాద్ రైలును గంట ఆలస్యంగా రీ- షెడ్యూల్ చేశారు. అలాగే కాజీపేట రైల్వే స్టేషన్‌లో హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైళ్ల రాకపోకలు, రద్దు, ఆలస్యం తదితర వివరాలను ప్రయాణికులకు సమాచారం అందిస్తున్నారు.

నందీశుడికి పంచామృతాభిషేకాలు

ఐనవోలు ఆలయ చరిత్రలో మొట్టమొదటిసారి కార్యక్రమానికి శ్రీకారం

నందీశుడికి పంచామృతాభిషేకం చేస్తున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఈవో నాగేశ్వర్‌రావు

ఐనవోలు, ఆగస్టు 31 : ఐనవోలు మల్లికార్జునస్వామి దేవస్థానంలోని నందీశుడికి ఆలయ చరిత్రలో మొట్టమొదటిసారి ప్రత్యేక పూజాధికారులను నిర్వహించినట్లు ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలోని నందీశుడికి పంచామృతాభిషేకాలు ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, కోమల్లపల్లి సంపత్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మాజీ ఎంపీపీ మధుమతి దంపతులు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మునిగాల సంపత్‌కుమార్-సరిత దంపతులు, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్‌శర్మ, పాతర్లపాటి శ్రీనివాస్, వేదపారాయణదారుడు పురుషోత్తమశర్మ, అర్చకులు నందనం మధుశర్మ, నందనం భానుప్రసాద్, పాతర్లపాటి నరేశ్‌శర్మ, మండికొండ దేవేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఫ్యామిలీ ప్యాకేజీ పార్టీ

హైడ్రా పేరిట హైడ్రామా

కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

వరంగల్, ఆగస్టు 31 : కాంగ్రెస్ ఫ్యామిలీ ప్యాకేజీ పార్టీ అని, హైడ్రా పేరుతో హైడ్రామాలాడుతున్నదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీపై ప్రజల దృష్టిని మళ్లించేందుకే హైడ్రాను తెరమీదకు తెచ్చారని అన్నారు. హనుమకొండ జిల్లా హంటర్‌రోడ్‌లోని డీ కన్వెన్షన్ హాల్‌లో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన వరంగల్, హనుమకొండ జిల్లాల బీజేపీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తున్నదన్నారు. ఆరు గ్యారెంటీలు ఇప్పటికీ అమలు కావడం లేదని, అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే ప్రజల నుంచి ఛీత్కారాలు మొదలయ్యాయని అన్నారు. కొద్ది మంది రైతులకే రుణమాఫీ చేసిందని, రైతు భరోసా ఈ ఏడాది ఎగ్గొటిందని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై కొట్లాడింది బీజేపీ అయితే, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేశారని అన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని ఆదరించినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదులో వరంగల్, హనుమకొండ జిల్లాలు రాష్ట్రంలోనే టాప్‌లో నిలవాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, సీతారాంనాయక్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, డాక్టర్ కాళీప్రసాద్, చాడ శ్రీనివాస్‌రెడ్డి, వన్నాల వెంకటరమణ, కుసుమ సతీశ్ పాల్గొన్నారు.

జిల్లాలో 21.6 మిల్లీ మీటర్ల వర్షపాతం

వరంగల్, ఆగస్టు 31 : జిల్లాలో సరాసరి 21.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భీమదేవరపల్లి మండలంలో 6.4 మిల్లీమీటర్లు, శాయంపేట 35.5, నడికూడ 26.8, దామెర 32.6, పరకాల 29.1, హసన్‌పర్తి 20.4, భీమదేవరపల్లి 6.4, వేలేరు 10.9, ఎల్కతుర్తి 10.0, కమలాపూర్ 13.4, హసన్‌పర్తి 20.4, ధర్మసాగర్ 12.1, కాజీపేట 18.0, హనుమకొండ 20.6, ఐనవోలు 23.2, ఆత్మకూరులో 43.3మిల్లీమిటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

బల్దియాలో కంట్రోల్ రూం ఏర్పాటు

వరంగల్, ఆగస్టు